ప్రకాశం జిల్లా తేదీ:09.10.2024

ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపి.యస్ గారు

జిల్లాలో రౌడీయిజము చేస్తే సహించేది లేదని రౌడీ మూకలకు హెచ్చరికలు జారీ చేసినారు. తేదీ:04.09.2024 న ఒంగోలు సీతారామపురముకు చెందిన దనిశెట్టి జానకి రామ్ పై మున్సిపల్ ఆఫీసు దగ్గరలో పూజారి దేవ, ఆవుల అనీల్ చిన్నోడు @ డేవిడ్ బిల్లా, శివ అను వారు దాడిచేసిన సంఘటనలోను 08.10.2024 తేది ఉంగరాల సాయి కృష్ణ అను అతని పై హరీష్ ,జాన్సన్, అగస్టీన్ అను వారు సాయికృష్ణ పై దాడిచేసిన సంఘటనలోను అందరిపై ఒంగోలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ లో హత్యాయత్నం మరియు వివిద సెక్షన్లు క్రింద కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపటమైనది.

జిల్లాలో రౌడీ కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీయిజముతో చేసిన చిన్న సంఘటనైనా తీవ్రముగా పరిగణించి వారిపై కఠిన చర్యలు తీసుకోవటం, రౌడీ షీట్లు ఓపెన్ చేయటం జరుగుతుందని మరియు వారిపై నిరంతరముగా పోలీసు నిఘా ఉంటుందని హెచ్చరించారు. ఒంగోలు నగరంలో పాత మార్కెట్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన సంఘటనపై గతంలోని మూత్రం పోసిన కేసులోని ముద్దాయిలకు మరియు బెయిల్ పై బయటకు వచ్చిన వారిపై కేసుల నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా బెయిల్ పై బయట ఉన్నవారికి బెయిల్ రద్దు చేయుటకు ప్రతిపాదనలు పంపించాలని, మిగతా వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని మరియు పీడీ యాక్ట్ కు కూడా ప్రతిపాదనలు పంపించాలని ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు కి జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యల్లో పాల్గొంటే సహించబోమని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. రౌడీయిజం మానుకొని, కుటుంబంతో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

అదే విధంగా చీమకుర్తి గ్రానైట్ కి సంబంధించి వచ్చిన ఫోన్ కాల్ ఆడియో విషయంలో విచారణ చేసి ఒంగోలుకు చెందిన కాండ్ర శ్రీకాంత్ (35 సం) మీద 126 బిఎన్ఎస్ఎస్ ప్రకారం బైండ్ ఓవర్ చేయడమైనది.

